క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలోకి 20 కుటుంబాలు



జగ్గయ్యపేట అర్బన్: మండలంలోని చిల్లకల్లు గ్రామానికి చెందిన 20మంది వడ్డెర కులస్తులు టీడీపీని వీడి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సమక్షంలో శుక్రవారం వైఎస్సార్ సీపీలోకి చేరారు. విప్ ఉదయభాను నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో పల్లపు పుల్లయ్య, పల్లపు కోటేశ్వరరావు, పల్లపు మణికంఠ, పల్లపు రవి కుటుంబసభ్యులతోపాటు మరో 15 కుటుంబాల వారు ఉన్నారు. కార్యక్రమంలో విమలాభాను ఫౌండేషన్ చైర్‌పర్సన్ సామినేని విమలాభాను, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదుల ప్రారంభం



లింగగూడెం(పెనుగంచిప్రోలు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విద్యారంగంలో పెనుమార్పులు వచ్చాయని ఎంపీపీ మార్కపూడి గాంధీ అన్నారు. గ్రామంలో నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో రూ.28.87 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు–నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల స్వరూపమే పూర్తిగా మారిపోయిందన్నారు. నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను విశేషంగా కృషిచేశారని కొనియాడారు. ఉపసర్పంచి బి వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగెల నాగరాజు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఏనుగుల ధర్మారెడ్డి, మిల్క్ సొసైటీ చైర్మన్ పాశం నాగిరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ భీమవరపు కృష్ణబాబు, హెచ్‌ఎం టి.చలిత భాను, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.25వేల విరాళం



తిరుమలగిరి(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసియున్న వాల్మీకోద్భవ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి నందిగామకు చెందిన తుర్లపాడు వెంకటశశి కళాధర్ దంపతులు రూ.25,116లను విరాళంగా అందజేశారు. ఈమేరకు ఆలయ ఏసీ దాసరి శ్రీరామవరప్రసాదరావుకు విరాళం నగదును శుక్రవారం అందజేశారు. ఆలయ అధికారులు, దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, ప్రధానార్చకుడు తిరునగరి రామకృష్ణమాచార్యులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా టీచర్లకు సత్కారం



నందిగామ: స్థానిక యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ మహిళా వారోత్సవాలను నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. మహిళల సేవలను కొనియాడారు. కార్యక్రమానికి యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బెనర్జీ అధ్యక్షత వహించగా, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసు కవాతు



పోలంపల్లి/దబ్బాకుపల్లి(వత్సవాయి) : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో మండలంలోని పోలంపల్లి, దబ్బాకుపల్లి గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ బి. అభిమన్యు మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా పోలీసు భద్రత కల్పిస్తామని ప్రజలకు భరోసానిచ్చారు. సంఘ విద్రోహక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడేవారి సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వివరించారు.

రూ.1.89 కోట్లతో అభివృద్ధి పనులు



కొత్తపేటలో విద్యుత్ మోటార్ స్విచ్ ఆన్‌చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



లింగాలపాడులో అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలల స్థాయి వసతులతో అభివృద్ధి చెందాయని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. మండలంలోని లింగాలపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.1.20 కోట్లతో నిర్మించిన ఐదు అదనపు తరగతిగదులతోపాటు పాఠశాలలో చేపట్టిన ఆయా అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ దేశచరిత్రలో ఏరాష్ట్రంలో లేనివిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. సర్పంచ్ బొల్లినేని పద్మజ, నాయకులు బొల్లినేని శ్రీనివాసరావు, పొరుపల్లి హరిబాబు, ప్రధానోపాధ్యాయుడు ఆళ్ల రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన..

చందర్లపాడు మండలంలో ఎన్‌ఆర్‌యుఎం నిధులు రూ. 50 లక్షలతో చేపడుతున్న ఉస్తేపల్లి–కాసరబాద బీటీ రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జగన్‌మోహనరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. చందర్లపాడులో ఎన్‌ఆర్‌యుఎం నిధులు రూ.10లక్షలతో చేపడుతున్న స్త్రీశక్తి భవన్ అదనపు అంతస్తు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అనుసంధానం చేసే రహదారులను ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుడేటి నాగమల్లేశ్వరి, జడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, వెలగపూడి వెంకటేశ్వరరావు, గుడేటి శ్రీను పాల్గొన్నారు.

రూ.9లక్షలతో విద్యుత్ మోటార్ ఏర్పాటు..

కొత్తపేట(కంచికచర్ల): రానున్న వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. మండలంలోని కొత్తపేటలో తాగునీటి ప్రధాన పైప్‌లైన్‌తోపాటు రూ.9లక్షలతో ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ కొత్తపేటలో మంచినీటిసమస్యను గత పాలకులు పట్టించుకోలేదన్నారు. గ్రామస్తుల ఇబ్బందులను గమనించి సమస్య పరిష్కారానికి కృషిచేసినట్లు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, సర్పంచి పత్తిపాటి సునీత, ఉపసర్పంచి ముప్పాళ్ల సత్యనారాయణ, మాజీ సర్పంచి ముప్పాళ్ల నాగేశ్వరరావు, నాయకులు ప్రత్తిపాటి కృష్ణమూర్తి, బుడ్డి సత్యనారాయణ, వేల్పుల రమేష్, ముప్పాళ్ల అప్పారావు, ముప్పాళ్ల శివాజీ పాల్గొన్నారు.

నేడు టీటీడీ కల్యాణ మండపం ప్రారంభం



కల్యాణమండపం పరిశీలన అనంతరం మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని చిల్లకల్లు రోడ్డు తొర్రగుంటపాలెంలో రూ.3.50కోట్లతో చేపట్టిన తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపాన్ని శనివారం ఉదయం 8.30గంటలకు ప్రారంభిస్తున్నట్లు జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను తెలిపారు. టీటీడీ కల్యాణ మండపాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఉదయభాను విలేకరులతో మాట్లాడుతూ 2008లో టీటీడీ కల్యాణమండపం నిర్మాణం కోసం తాను శంకుస్థాపన చేయగా, ఆ తర్వాత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన శ్రీరాం తాతయ్య ఈ పనులను పట్టించుకోలేదన్నారు. తిరిగి తాను 2019లో ఎమ్మెల్యేగా గెలుపొందాక రూ.3.50కోట్లతో అధునాతన వసతులతో కూడిన టీటీడీ కల్యాణ మండపాన్ని నిర్మించడం ద్వారా ప్రజల చిరకాలవాంఛను నెరవేర్చడం సంతోషంగా ఉన్నారు. రూ2.50కోట్లతో రెండంతస్తుల భవనంతోపాటు రూ.1కోటితో డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. జగ్గయ్యపేట పట్టణంలో నేడు కనిపిస్తున్న అభివృద్ధి అంతా తన హయాంలో చేసిందేనని వివరించారు. ఈ ఐదేళ్లలో సుమారు 2వేల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. పట్టణంలో రూ.14కోట్లతో చిల్లకల్లు–జగ్గయ్యపేట నాలుగులేన్ల రోడ్డు, రూ.4.50 కోట్లతో చెరువు అభివృద్ధి, రూ.4కోట్లతో ప్రభుత్వాస్పత్రి ఆధునికీకరణ, రూ.2కోట్లతో రెండు అర్బన్ హెల్త్‌సెంటర్ల నిర్మాణం, రూ.1కోటితో హైవే బస్టాండ్ నిర్మించామన్నారు. రూ.60కోట్లతో కృష్ణానదిపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. జగనన్న కాలనీల్లో 2వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని, టిడ్కో గృహాలకు రూ.70కోట్ల బకాయిలు చెల్లించి రూ.13 కోట్లతో విద్యుద్దీకరణ పనులు చేపట్టామని వివరించారు. అలాగే 11సార్లు ఢిల్లీ వెళ్లి ప్యాసింజర్ రైలు కోసం ప్రయత్నాలు చేశానని, రైల్వే డబ్లింగ్ పనుల కోసం రూ.1450కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. కల్యాణమండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని కోరారు. విప్ వెంట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, యువనాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, కేడీసీసీబీ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.92 లక్షలు మంజూరు



వీరులపాడు: మండలంలోని కొణతాలపల్లిలో వేంచేసియున్న గంగా సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వం రూ.92 లక్షలు మంజూరు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెండు శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ ఆలయం శిథిలావస్థకు చేరింది. ఆలయ శిథిలావస్థ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు సమస్యను దేవాదాయశాఖ ఉన్నతాధికారులు, మంత్రితోపాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేవాదాయశాఖ ద్వారా రూ. 92లక్షలు మంజూరు చేశారు. ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరుచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అందుకు కృషిచేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావులకు సర్పంచి నంద్రు సౌజన్య, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎన్నికల విధులను సమర్థమంతంగా నిర్వహించాలి

నందిగామ: ఎన్నికల విధులను ఉద్యోగులంతా సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్డీఓ ఏ రవీంద్రరావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులతో శుక్రవారం ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో రవీంద్రరావు మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయ్యేంతవరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో నందిగామ, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు తహశీల్దార్లు వై.సరస్వతి, వి.సుస్వాగతం, కె.రాజకిషోర్, జి.మురళీధర్, మున్సిపల్ కమిషనర్ కె.హేమమాలిని, ఇన్‌స్పెక్టర్ హనీష్ పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు అండగా ఉంటాం

ఎమ్మెల్సీ అరుణకుమార్



విరాళ రశీదును ఎమ్మెల్సీ అరుణకుమార్‌కు అందజేస్తున్న నాయీబ్రాహ్మణులు

నందిగామ టౌన్: నాయీబ్రాహ్మణులకు ఎల్లవేళలా తమవంతుగా అండగా ఉంటామని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయీబ్రాహ్మణులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. కంచికచర్ల పట్టణంలోని నాయీబ్రాహ్మణుల పర్యవేక్షణలో ఉన్నటువంటి బాలవినాయకస్వామి వారి ఆలయంలో చేపడుతున్న ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవానికి సహకారం అందించాలని వారు కోరారు. దీంతో ఎమ్మెల్సీ వెంటనే ఈ విషయంపై ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావును సంప్రదించి, ఆయన తరపున రూ.లక్షను విరాళంగా అందజేశారు. నాయీబ్రాహ్మణులకు అండగా ఉండటంతోపాటు వారి ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా నాయీబ్రాహ్మణ కుటుంబాలకు ఎమ్మెల్సీ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఆలయానికి ఆర్థికసాయం అందించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్‌కు నాయీబ్రాహ్మణులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ కంచికచర్ల పట్టణ కన్వీనర్ వేమా సురేష్‌బాబు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు చీరల పంపిణీ

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): నిరుపేదలు, అభాగ్యులను ఆదుకోవడం.. వారిని చదివించడం, ఆధ్యాత్మికత వైపు నడిపించడంలో మంగలపూడి విశ్రాంతమ్మ సేవలు ఎనలేనివని, ఆమె జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీసీటీసీ(బాప్టిస్ట్ కన్వెన్షన్ ఆఫ్ తెలుగు చర్చీస్) జాతీయ ప్రధాన కార్యదర్శి, రెవ. మంగలపూడి జోసఫ్ కొనియాడారు. సంఘ సేవకురాలు మంగలపూడి విశ్రాంతమ్మ జయంతి కార్యక్రమం సింగ్‌నగర్‌లోని బీసీటీసీ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. నిరుపేద వృద్ధులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. బండ్ల మరియదాస్, ఎ.ఆనందరావు, బీసీటీసీ పెద్దలు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

జగ్గయ్యపేట అర్బన్: ఇంటర్ సెకండియర్ పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. పట్టణంలోని ఎస్‌జీఎస్, వాగ్దేవి, అమ్మాణీ, జేఆర్‌సీ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు మొత్తం 1200 మంది విద్యార్థులు హాజరైనట్లు కస్టోడియన్ శౌరిలమ్మ తెలిపారు. ఆయా కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్లు, డీవోలుగా పి.రవి, హనుమంతరావు, స్వర్ణవాణి, ఆర్.శ్రీనివాసరావు, జి.శకుంతల, కరుణాకరరెడ్డి, వి.సురేష్, శివయ్య వ్యవహరించినట్లు వివరించారు. ఒకేషనల్ కోర్సు(బ్రిడ్జి కోర్సు) పరీక్ష శనివారం స్థానిక జేఆర్‌సీ కళాశాలలో జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు 123 మంది హాజరు కానున్నట్లు తెలిపారు.

నందిగామ గెలుపును జగనన్నకు కానుకగా ఇద్దాం

కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపు



కంచికచర్లలో వృద్ధురాలి యోగక్షేమాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

కంచికచర్ల: రానున్న ఎన్నికల్లో మరోసారి గెలుపు జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కంచికచర్లలో శుక్రవారం ఆయన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలతోపాటు ఇబ్బందులను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను వివరించి, ఆయా పథకాల అమలుతేదీలతో కూడిన క్యాలెండర్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహనరావు సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నానన్నారు. కంచికచర్లలో 33కేవీ విద్యుత్ వైర్ల తొలగింపు, కంచికచర్ల నుంచి వీరులపాడు మండలం పెద్దాపురం వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణం, నూతనంగా కంచికచర్లకు తాగునీటి పైప్‌లైన్ పనులు, చెవిటికల్లులో పైలెట్ ప్రాజెక్టుతోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ కన్వీనర్లు నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు, సర్పంచి వేల్పుల సునీత, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యులు మాడుగుల మధుబాబు, ఏఎంసీ వైస్‌చైర్‌పర్సన్ మాడుగుల శంకర్, నాయకులు దేవరకొండ గురవయ్య, నారిశెట్టి శ్రీనివాసరావు, ఎం.పాండు, దాసరి రాంబాబు, వీఆర్వో శేషం సురేష్, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని జనశిక్షణ సంస్థాన్ చైర్‌పర్సన్ నాగళ్ల విద్యాకన్నా చెప్పారు. అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా రావిచెట్టు సెంటర్‌లోని సంస్థ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సభ జరిగింది. విద్యాకన్నా మాట్లాడుతూ మనం ఏదైనా వస్తువును కొనుగోలు చేసి మోసపోతే వినియోగదారుల రక్షణకు చట్టాలు ఉన్నాయన్నారు. వాటితో నష్టపరిహారం పొందవచ్చని చెప్పారు. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పొందే హక్కు, ప్రాథమిక అవసరాలు పొందే హక్కు, వస్తువులు, సేవలను ఎంపిక చేసుకునే హక్కు, ఉత్పాదకాల గురించి తెలుసుకునే హక్కు ఉన్నాయని వివరించారు. జనశిక్షణ సంస్థాన్ సీనియర్ రిసోర్స్ పర్సన్ పి.వరలక్ష్మి మాట్లాడుతూ వినియోగదారుల ఉద్యమ పితామహుడు రాల్ఫ్‌నాడర్ కృషితో ఈ రోజు అంతర్జాతీయ వినియోగదారుల ఉద్యమ సంఘాలు ఏర్పడ్డాయని, వీటితో వినియోగదారుల సంరక్షణ, సంక్షేమం, సేవలు అందుతున్నాయని చెప్పారు. నిత్య జీవితంలో ప్రతి వ్యక్తి ఏదో ఒక వస్తువును లేక సేవలను కొనుగోలు చేయడం సర్వసాధారణమని చెప్పారు. ఆ వస్తువులు, సేవల్లో ఏదైనా లోపం వస్తే వినియోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చన్నారు. జనశిక్షణ సంస్థాన్ సిబ్బంది, శిక్షణార్థులు, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవాలి

విప్ ఉదయభాను



ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న విప్ ఉదయభాను

తిరుమలగిరి(జగ్గయ్యపేట): ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు రానున్న ఎన్నికల్లో మరోసారి అండగా నిలవాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. నవరత్నాలు–పేదలందరికి ఇళ్ల పథకం కింద తిరుమలగిరిలోని 54 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్లపట్టాలను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చేలా చూడాలన్నారు. ప్రతిపక్షాలు అధికారమే పరమావధిగా పనిచేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రం ఎన్నిపార్టీలు పొత్తులు పెట్టుకుని వచ్చినా, రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయన్నారు. కార్యక్రమంలో ఇజ్రాయిల్, మండవ శ్రీనివాస్‌గౌడ్, పోతురాజు వసంతరావు, జనార్దన్, రాంబాబు, మెట్టు ఏడుకొండలు, తాటి రామారావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన ..

గ్రామంలో వేంచేసియున్న వెంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసినట్లు జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను తెలిపారు. ఆలయం వద్ద రూ.33లక్షలతో నిర్మించనున్న షెడ్డు నిర్మాణం, రూ.24లక్షలతో చేపట్టిన కల్యాణమండపం, రూ.10లక్షలతో చేపట్టిన ఘాట్‌రోడ్డు ముఖద్వార నిర్మాణ పనులకు విప్ ఉదయభాను శంకుస్థాపన చేశారు. ఆలయాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తోందని వివరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, పాలకవర్గసభ్యులు రమా, నరసింహారావు, ఏసీ దాసరి శ్రీరామవరప్రసాదరావు, నాయకులు రామారావు, ముత్తినేని సిరి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో మహిళలకు ఇళ్లపట్టాలను అందజేస్తున్న విప్ సామినేని ఉదయభాను

సీఎంఆర్‌ఎఫ్ ద్వారా 42.16 లక్షలు అందజేత



ఆటోలో ఉన్న వృద్ధురాలి వద్దకు వచ్చి సీఆర్‌ఎంఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: నిరుపేదలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన సీఎంఆర్‌ఎఫ్ కింద 93మంది లబ్ధిదారులకు రూ.42.16లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ నిరుపేదలకు వైద్యం భారం కాకూడదనే మంచిమనసుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నారన్నారు. నందిగామ నియోజకవర్గంలో ఇప్పటివరకు సీఎంఆర్‌ఎఫ్ కింద 531మందికి రూ.3.02కోట్లను అందజేసినట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం పొందే వెసులుబాటు కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వివరించారు.

ఆటోవద్దకు వచ్చి చెక్కు అందజేత..

చందర్లపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన గుమ్మా లక్ష్మి ఇటీవల మోకాళ్ల శస్త్రచికిత్స చేయించుకోగా సీఎంఆర్‌ఎఫ్ కింద ఆమెకు రూ.1.20 లక్షలు మంజూరయ్యాయి. సీఎంఆర్‌ఎఫ్ చెక్కు కోసం కార్యాలయం వద్దకు వచ్చిన ఆమె ఆరోగ్యం సహకరించక ఆటోలోనే ఉండిపోయిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ అరుణకుమార్ తానే స్వయంగా ఆమె వద్దకు వచ్చి చెక్కును అందజేశారు. దీంతో ఆమె ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నాయకులు గుడివాడ సాంబశివరావు, కోటేరు ముత్తారెడ్డి, వేమా సురేష్‌బాబు, కోటేరు సూర్యనారాయణ రెడ్డి, నెలకుదిటి శివనాగేశ్వరరావు, షేక్ ఫయాజ్, గుదే అక్కారావు, ములకలపల్లి కృష్ణమోహన్, నల్లాని సాయి, బుగ్గినేని సురేష్ పాల్గొన్నారు.

పారదర్శకంగా వ్యవహరించాలి: ఆర్‌వో



మాట్లాడుతున్న ఆర్‌వో వెంకటేశ్వర్లు, హాజరైన అధికారులు

జగ్గయ్యపేట అర్బన్: ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గ రిటరి్నంగ్ ఆఫీసర్, జిల్లా సివిల్ సప్లయ్స్ డీఎం జి.వెంకటేశ్వర్లు సూచించారు. ఎన్నికల విధుల్లో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్(ఏఈవో), ఎంసీసీ ఆఫీసర్లు, వీడియో వ్యూవింగ్, వీడియో సర్వేలియన్స్, అకౌంటింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్స్ సర్వేలియన్స్ బృందాలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. బృందాల వారీగా వారి విధులు, పాటించాల్సిన నియమాలపై సమీక్షించారు. ఏఈఆర్‌వో, పేట తహసీల్దార్ జీవీ.శేషగిరి, పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాల తహసీల్దార్లు , వి.అమ్మాజీ, కె.సూర్యారావు, సీఐ జానకీరామ్, ఎలక్షన్ డీటీ యు.కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురిపై బైండోవర్ కేసులు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): మండలంలోని షేర్‌మహ్మద్‌పేటలో బుధవారం రాత్రి టీడీపీ, జనసేన, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడిన ఘటనకు సంబంధించి ఏడుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సతీష్ తెలిపారు. బైండోవర్ చేసిన వారిలో టీడీపీ, జనసేన కార్యకర్తలు నలుగురు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ముగ్గురు ఉన్నట్లు వివరించారు.

పౌష్టికాహారం ప్రాధాన్యంపై అవగాహన



పౌష్టికాహార ప్రాధాన్యాన్ని తల్లులకు వివరిస్తున్న అంగన్‌వాడీలు

అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే వారికి పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు సూచించారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్యానికి సంబంధించి తీసుకునే జాగ్రత్తలు, సేవలు, పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.